# రామన్నకు భారీ మెజార్టీ అందిద్దాం

- పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం
- బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు
- బీఆర్ఎస్‌లో బీజేవైఎం మండలాధ్యక్షుడు కోల ఆంజనేయులు, నాయకులు
- రామన్నకు సారంపల్లి యాదవ, రజక, శాలీలివాహన సంఘాల సంపూర్ణ మద్దతు



సిరిసిల్ల రూరల్: మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ చేసిన ఏకగ్రీవ తీర్మాన పత్రాలను రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, నాయకులకు అందిస్తున్న రజక సంఘ సభ్యులు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 5: మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో బీజేవైఎం మండలాధ్యక్షుడు కోల ఆంజనేయుడు బీజేపీకి రాజీనామా చేసి, 16మందితో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా, చీటి నర్సింగరావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల అభ్యున్నతికి కేటీఆర్ కృషి చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో రామన్నకు లక్షకుపైగా మెజార్టీ అందించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ కొయ్యాడ రమేశ్, ఎంపీటీసీ గుగ్గిళ్ల లావణ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, బీఆర్ఎస్వై మండలాధ్యక్షుడు అవదూత మహేందర్, నాయకులు పడిగెల రాజు, జూపల్లి వెంకట్రావు, గుగ్గిళ్ల ఆంజనేయులుగౌడ్, సిరిసిల్ల పరశురాములు, సురువు వెంకట్, గుగ్గిళ్ల సధాకర్‌గౌడ్, భూమేశ్‌గౌడ్, బోల బాలమల్లుగౌడ్, రజక సంఘం అధ్యక్షుడు సుంకటి దేవయ్య, యాదవ సంఘ అధ్యక్షుడు గాలం సురేశ్, శాలీవాహన సంఘం అధ్యక్షుడు వంగపల్లి తిరుపతి, గ్రామా శాఖ అధ్యక్షులు గుండి మహేశ్, బూర విష్ణు ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన నేతలు వీరే..

బీజేవైఎం మండలాధ్యక్షుడు కోల ఆంజనేయులుతపాటు ఉపాధ్యక్షుడు భీమనాతిని ప్రకాశ్, పిట్టల సాయికుమార్, రాధా వినయ్, కార్యదర్శి శివ, అభిషేక్, స్వామి, రంజిత్, సాగర్, అరుణ్, వికాస్, చందు, సురేశ్, పవన్ తోపాటు పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. పారాషూట్ నేత రాణిరుద్రమరెడ్డికి బీజేపీ టికెట్ ఇవ్వడం, స్థానికులను విస్మరించడంతోపాటు పార్టీకి రాజీనామా చేసినట్లు తంగళ్లపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోల ఆంజనేయులు వెల్లడించారు. తర్వాత సారంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరారు.

### సారంపల్లిలో పలు సంఘాల మద్దతు

తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో యాదవ సంఘం, రజక సంఘం, శాలివాహన సంఘాలు మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు సారంపల్లిలో ఏకగ్రీవ తీర్మానాలను రాష్ట్ర నేత చీటి నర్సింగరావుకు అందించగా, ఆయన వారిని అభినందించారు. ఇక్కడ రజక సంఘం అధ్యక్షుడు సుంకటి దేవయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు గాలం సురేశ్, శాలివాహన సంఘ అధ్యక్షుడు వంగపల్లి తిరుపతి ఉన్నారు.

**చొప్పదండిలో..**

చొప్పదండి, (రామడుగు), నవంబర్ 5: మండలంలోని వెలిచాల, రుద్రారం, కొక్కెరకుంట, రామచంద్రాపూర్, చిప్పకుర్తి, షానగర్, శ్రీరాములపల్లె, వెదిర, లక్ష్మీపూర్, రంగసాయిపల్లె, దత్తోజిపేట, తిర్మలాపూర్, గోపాల్‌రావుపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటు వేసి సుంకెరవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు.

### కొడిమ్యాల మండలంలో..

కొడిమ్యాల, నవంబర్ 5: మండలంలోని కొడిమ్యాల, డబ్బుతిమ్మాయపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీ సామల్ల లక్ష్మణ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ అంకం రాజేశం, బండి రాజేందర్‌గౌడ్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాయిత రాజు పాల్గొన్నారు.



సిరిసిల్ల రూరల్: బీజేవైఎం మండలాధ్యక్షుడు కోల అంజనేయులుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు



సిరిసిల్ల రూరల్: బీఆర్ఎస్‌లోకి చేరిన బీజైవైఎం నాయకులతో చీటి నర్సింగరావు, ప్రజాప్రతినిధులు

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

కరీంనగర్ రూరల్, నవంబర్ 5: బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ యూత్ మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ యువతకు పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో ఆదివారం సాయంత్రం మండల బీఆర్ఎస్ యూత్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జి నేతికుంట హరీశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్ తరపున ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఆకుల కిరణ్‌పటేల్, మధుకర్‌రెడ్డి, మహేశ్, శ్రావన్, శాంతికుమార్, మూర్తి, వరప్రసాద్, ప్రశాంత్, రాజ్‌కుమార్, అభిషేక్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

### 8న వాలీబాల్ ఎంపిక పోటీలు

కొత్తపల్లి, నవంబర్ 5: ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 8న కరీంనగర్ జోన్‌స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొడిమ్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ జోన్ స్థాయి (కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి) అండర్-19 విభాగంలో యువతీయువకులకు వాలీబాల్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వివరాలకు ఎస్జీఎఫ్ కార్యదర్శి సెల్ నంబర్ 93461 20205లో సంప్రదించాలని సూచించారు.

### వారధి యూత్ కార్యవర్గం

గంగాధర, నవంబర్ 5: ఉప్పరమల్యాలలో వారధి యూత్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా ఎం సురేశ్, కోశాధికారిగా అభిజిత్, కార్యదర్శులుగా దీక్షిత్, అజయ్, జాయింట్ సెక్రటరీలుగా సాయికృష్ణ, అజయ్ ఎన్నికయ్యారు. కాగా నూతన కార్యవర్గాన్ని యూత్ సభ్యులు సన్మానించి అభినందించారు.

### నేడు ఎన్నికల ప్రచారం

గంగాధర, నవంబర్ 5: మండలంలోని గర్శకుర్తిలో సోమవారం ఉదయం 8.30 గంటలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం చేస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, మధ్యాహ్నం 3.30 గంటలకు మంగపేట, 4.30 గంటలకు చెర్లపల్లి, 6.30 గంటలకు కాచిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రవిశంకర్ ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గసభ్యులు

చొప్పదండి, నవంబర్ 5: పట్టణంలో రెయిన్‌బో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా కీర్తి కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల సాగర్, క్యాషియర్‌గా రాచకొండ అంజయ్య, సలహాదారులుగా గనవేని లచ్చయ్య, పిట్టల నర్సయ్య, రైటర్‌గా పిట్టల లచ్చయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రెయిన్‌బో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### విజయవంతం చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న బాలాగౌడ్

గంగాధర, నవంబర్ 5: మండలంలోని గర్శకుర్తి గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం చేస్తారని గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్ తెలిపారు. మండలంలోని మధురానగర్‌లో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రచారానికి మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పుల్కం గంగన్న, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, వేముల అంజి, దానె ఓదెలు, సుంకె అనిల్, బండారి శ్రీనివాస్, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, మారం యువరాజ్, తదితరులున్నారు.

### బాధిత కుటుంబాలకు 'గెల్లు' పరామర్శ

గంగాధర, నవంబర్ 5: మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మి, మడుపు తిరుపతిరెడ్డి ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాలను ఆదివారం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇక్కడ సర్పంచ్ జోగు లక్ష్మీరాజం, బీఆర్ఎస్వై నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్, గంగాధర, చొప్పదండి బీఆర్ఎస్వై అధ్యక్షులు సుంకె అనిల్, మారం యువరాజ్, బీఆర్ఎస్వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, నాయకులు సుంకె దీక్షిత్, రావన్, నితీశ్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్